కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కవిత

వైస్ ఎంపీపీ వీరన్నకు కవిత పరామర్శ

గూడూరు, జూన్ 29: వైస్ ఎంపీపీ, బీఆర్ఎస్ నాయకుడు ఆరె వీరన్న తండ్రి కొమురయ్య ఇటీవల మృతి చెందగా, శనివారం పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందన్నారు. వారి వెంట పార్టీ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్న, నూకల సురేందర్, మూడు మోహన్, కిషన్‌నాయక్, రహీం, వల్లెపు శ్రీనివాస్, పాషా, సంపత్‌రావు, సోము, సుధకార్, కతార్‌సింగ్, భీముడు, యుగేంధర్, ఐలయ్య, బోడ వీరన్న, మధ్యానాయక్ తదితరులు ఉన్నారు.

'ధరణి' సమస్యలను వెంటనే పరిష్కరించాలి

వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్

మహబూబాబాద్, జూన్ 29: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ జిల్లా అధికారులను ఆదేశించారు. శనివారం రెవెన్యూ శాఖ సీసీఎల్ఏ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధరణి దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. కొంత కాలంగా వివిధ కారణాల వల్ల నిలిచిపోయిన ధరణి సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, ఆర్డీవోలతో సమీక్ష నిర్వహించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఆదేశాల మేరకు గ్రామాల్లో అధికారులు విస్తృతంగా పర్యటించాలన్నారు. గ్రామాల్లోని పెండింగ్ సమస్యలపై నివేదిక తయారు చేసి అందజేయాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం డేవిడ్, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డీవోలు అలివేలు, నర్సింహారావు, తహసీల్దార్లు, కలెక్టరేట్ రెవెన్యూ విభాగం అధికారులు, సూపరింటెండెంట్‌లు పాల్గొన్నారు.

హాస్టల్‌లో ఎంపీడీవో తనిఖీ

దంతాలపల్లి, జూన్ 29: మండలంలోని పెద్దముప్పారం గ్రామంలో ఎస్సీ హాస్టల్‌ను ఎంపీడీవో వివేక్‌రాం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అపరిశుభ్రంగా ఉండడంతో సిబ్బందిని మందలించారు. తనిఖీ సమయంలో వార్డెన్ అందుబాటులో లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. హాస్టల్ పిల్లలకు సౌకర్యాలు కల్పించడంలో వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, హాస్టల్‌ను పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి ఆదేశించారు. వార్డెన్ నిర్లక్ష్యం వల్ల గతంలో కంటే ఇప్పుడు హాస్టల్‌లో హాజరు శాతం తగ్గినట్లు గ్రామస్తులు తెలిపారని, ఈ విషయాన్ని జిల్లా అధికారుల దృష్టి తీసుకెళ్తానని తెలిపారు.

చెక్కు అందజేత

కురవి, జూన్ 29: సీరోలు మండలం కొత్తూరు(సి) గ్రామానికి చెందిన నాయిని శ్రీనివాస్ కురవి మండల కేంద్రంలోని ఏపీజీవీబీలో ఖాతాదారుగా ఉన్నారు. శ్రీనివాస్ ఇటీవల గుండెపోటుతో మృతిచెంగా ప్రధాన మంత్రి జీవనజ్యోతియోజన పథకం కింద రూ.2లక్షల బీమా మంజూరైంది. శనివారం బ్యాంకు కురవి బ్రాంచ్ మేనేజర్ లోకేశ్ మృతుడి సతీమణి సంధ్యారాణికి చెక్కు అందజేశారు. ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ మహేశ్, క్యాషియర్ జ్యోతి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043.
NTW-318953

RENT/ LEASE

★కమర్షియల్ బిల్డింగ్ Rent/ Lease కు ఇవ్వబడును. హనుమకొండలోని అలాంకర్ జంక్షన్ శరత్ హాస్పిటల్ లేన్‌లో HP Gas ప్రక్కన G+4, Each Flore 1550 Sq.Ft with కమర్షియల్ లిఫ్ట్. సంప్ర: 9440505062.
NTW-00

WANTED TEACHERS

★Wanted Teachers to teach 3rd to 6th Classes Social and 4th to 8th Classes Computers. VIGNAN HIGH SCHOOL, Dharmaram, Cell: 9441997597, 8341599333.
NTW-6504

HEALTH CARE

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును. సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679

WANTED

★Wanted Pharmacy Manager, Pharmacists, HR Manager (with Hosp Exp), PRE, Front Office Executives, Financial counsellor, Floor Manager, Nursing staff, (GNM B.sc Nur) for a reputed Hospital. Cont.: 7337313271, 9949499959.
NTW-14482

★Corel Draw, Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

CHANGE OF NAME

★I, SHARMIN SHAMSHUDDIN DHANANI, R/o. 8-9-183, Polavari street, Sadashiva Nilayam, Warangal, Telangana. Changed My Name as SHARMIN DHANANI.
NT-327672

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618

WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559

MULUGU - 9182777135

MAHABUBABAD - 9182777557

JANGAON - 9182777565

గుడుంబాపై ఉక్కుపాదం

- జిల్లా వ్యాప్తంగా తయారీ స్థావరాలపై దాడులు
- 328 లీటర్ల గుడుంబా, 210 కిలోల నల్లబెల్లం సీజ్.. బెల్లం పానకం ధ్వంసం
- 33 మందిపై కేసులు నమోదు
- నల్లబెల్లం అమ్మినా, గుడుంబా తయారు చేసినా కఠిన శిక్షలు
- ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, జూన్ 29: జిల్లాలో గుడుంబాపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. జిల్లా వ్యాప్తంగా శనివారం పోలీసులతో పాటు ఎస్పీ గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. ఒక్కరోజే 33 కేసులు నమోదు చేసి, 328 లీటర్ల గుడుంబా, 210 కిలోల నల్లబెల్లం సీజ్ చేశారు. నిల్వ ఉంచిన బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. దాడుల్లో మొత్తం 174 మంది పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో గుడుంబాకు తావు లేదని, తయారు చేసినా, నల్లబెల్లం విక్రయించినా సదరు వ్యక్తులపై కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా అమ్మిన వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేస్తామన్నారు. పదే పదే గుడుంబా తయారీ చేస్తే వారిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేస్తామని, అయినా కూడా వారి తీరు మార్చుకోకపోతే రూ.లక్ష నుంచి రూ. 2లక్షల వరకు జరిమానా విధిస్తామని వెల్లడించారు. అయినా మారకుంటే ఆస్తులను జప్తు చేయడంతో పాటు వారికి జైలు శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు. గుడుంబాను నిర్మూలించేందుకు గ్రామాల్లోని యువత, మహిళలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజాప్రతినిధులు పూర్తి సహకారం అందించాలన్నారు. గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు అందరి సహకారం అవసరమన్నారు. ఈ మహమ్మారితో కుటుంబ పెద్ద మృతి చెందితే బాధిత కుటుంబం రోడ్డుపై పడుతుందని, నిరుపేదల పిల్లలకు ఇలాంటి ఘటనలు శాపంగా మారకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. గుడుంబా రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని సూచించారు.

గుడుంబా రహిత సమాజం కోసం సహకరించాలి

గంగారం: గుడుంబా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ అన్నారు. జంగాలపల్లి గ్రామంలో ఎస్పీ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రతి ఇంటినీ పరిశీలించి 20లీటర్ల గుడుంబా, 500 లీటర్ల పానకాన్ని ధ్వంసం చేసిన అనంతరం ఎస్పీ గ్రామస్తులతో మాట్లాడారు. గుడుంబా తయారీ, అమ్మకం, గుట్కా వ్యాపారం చేస్తే సహించేది లేదన్నారు. గ్రామంలో ఎవరైనా గుడుంబా తయారు చేస్తే పోలీస్‌లకు సమాచారం ఇవ్వాలన్నారు. అనంతరం పునుగొండ్ల పగిడిద్దరాజు ఆలయాన్ని ఎస్పీ దర్శించుకున్నారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్ అందజేశారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, కష్టపడి ఉన్నతమైన కొలువులు సాధించాలని సూచించారు. డీఎస్పీ తిరుపతిరావు, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, సీఐ బాబురావు, ఎస్సై రవి కుమార్, దిలీప్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి: మండలంలోని తూర్పుతండా, గున్నెపల్లి శివారు మేలకుంట తండాలో దంతాలపల్లి పోలీసుల ఆధ్వర్యంలో శనివారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. 400 లీటర్ల బెలంపానకం, 15 లీటర్ల గుడుంబాను ధ్వంసం చేసి బాధ్యులైన గుగులోత్ చన్ను, గుగులోత్ మున్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు.

ఇనుగుర్తిలో..

ఇనుగుర్తి: మండలంలోని తార్‌సింగ్‌తండా గ్రామపంచాయతీ శివారు రేకులతండాలో శనివారం కేసముద్రం సెకండ్ ఎస్సై రాజయ్య ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా స్థావరాలపై దాడులు చేశారు. 50కిలోల బెల్లం, 50 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని, 300 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ఎస్సై తెలిపారు. ఇద్దరిపై కేసు నమోదు చేశామన్నారు. జూలై ఒకటి నుంచి నూతన చట్టాలు అమలవుతాయని, వాటిలో శిక్షలు కఠినంగా ఉంటాయన్నారు. స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్, ఐటీకోర్ ఎస్సై జితేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల : మండలంలోని పలు గ్రామాల్లో గుడుంబా స్థావరాలపై శనివారం దాడులు చేసినట్లు ఎస్సై జీనత్ తెలిపారు. అంజనాపురంలో గుడుంబా స్థావరాలపై దాడి చేసి 17లీటర్ల గుడుంబా, 200 బెల్లం పానకాన్ని స్వాధీనం చేసుకొని ధ్వంసం చేసి, గుగులోత్ శాంతి, ఇస్లావత్ జ్యోతిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్‌బీ ఎస్సై రియాజ్‌పాషా, కానిస్టేబుళ్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డోర్నకల్‌లో..

డోర్నకల్: మండలంలోని రాము తండా, లకావత్ తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు చేసినట్లు సీఐ ఉపేందర్‌రావు తెలిపారు. బెల్లం పానకం ధ్వంసం చేసి, గుడుంబాను స్వాధీనం చేసుకొని, తయారీ చేసిన వారిపై కేసు నమోదు చేశారు. గుడుంబా స్థావరాలపై దాడిలో ఎస్సై సంతోష్‌రావు, కానిస్టేబుల్ కృష్ణ, బలరాం, వీరస్వామి, దేవీ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్: రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో స్వాధీనం చేసుకున్న గుడుంబా, పానకం, బెల్లాన్ని చూపుతున్న పోలీసులు

కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

సమ్మేళనంలో మాట్లాడుతున్న నారాయణ

తొర్రూరు, జూన్ 29: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం, నోట్‌బుక్స్‌తో పాటు మౌలిక వసతులు కల్పించాలని ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నారాయణ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలోని కళాశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్నారని, వారికి సర్కారు సరైన సౌకర్యాలు కల్పించి, మధ్యాహ్నం భోజనం, నోట్స్‌బుక్స్ అందించాలన్నారు. దీంతో బడుగు, బలహీన వర్గాల తల్లిదండ్రుల పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. సీఎం కళాశాలల పెయింట్, మైనర్ మరమ్మతులకు నిధులు కేటాయించాలని కోరారు. క్వార్టర్లీ బడ్జెట్‌ను సైతం ధరలకు అనుగుణంగా రెట్టింపు చేయాలన్నారు. సమ్మేళనంలో రాష్ట్ర సెక్రటరీ గంటి రవి, జాయింట్ సెక్రటరీ తిరుమలరావు, ఒకేషనల్ విభాగం సెక్రటరీ పోడేటి రవీందర్ పాల్గొన్నారు.

అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

తొర్రూరు, జూన్ 29: పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలు ఇష్టానుసారంగా ఫీజులు పెంచుతూ, పేద, మధ్య తరగతి ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని దళిత నిరుపేద రాష్ట్ర అధ్యక్షుడు సింగారపు ప్రేమ్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. తొర్రూరులో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై నియంత్రణ చట్టం తీసుకొచ్చి పేద విద్యార్థులకు 25శాతం ఉచిత విద్య అందించాలన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో 50 శాతం ఫీజు మాత్రమే తీసుకొని హాస్టల్ వసతి సైతం కల్పించాలన్నారు. స్పోర్ట్స్, డెస్క్, బుక్స్, లైబ్రరీ, వ్యాన్, ఎగ్జామినేషన్ ఫీజ్, యూనిఫామ్, ఇతర డొనేషన్ల పేర్లతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో దళిత నిరుపేద సంఘం జిల్లా అధ్యక్షుడు బందు వెంకన్న, అశోక్, యాకన్న, మల్లేశ్, బాబు, రామచంద్రు పాల్గొన్నారు.

పెద్దచెరువులో 12 అడుగులకు చేరిన నీరు

బయ్యారం, జూన్ 29: బయ్యారం పెద్దచెరువులోకి వరద నీరు వచ్చి చేరుతున్నది. ప్రస్తుతం 12 అడుగులకు నీరు చేరింది. కొన్ని రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల సరిహద్దు ఇల్లెందు, గంగారం, కొత్తగూడ గ్రామాల్లో కురుస్తున్న వర్షాల వల్ల పందిపంపుల వాగు, మసివాగు ప్రవహించడంతో వరద నీరు పెద్ద చెరువులో చేరుతున్నది. దీంతో చెరువు గరిష్ట నీటి మట్టం 16.2 అగుడులు కాగా, ప్రస్తుతం 12 అడుగులకు చేరింది. కాకతీయులు నిర్మించిన ఎంతో ప్రాచుర్యం కలిగిన బయ్యారం పెద్దచెరువు కారణంగా గార్ల, బయ్యారంలోని సుమారు 15 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది. చెరువులోకి నీరు చేరుతుండడంతో రైతులు ఆనందంగా పంటల సాగు ప్రారంభించారు.

వరద నీటితో కళకళలాడుతున్న బయ్యారం పెద్దచెరువు

కిషన్‌నాయక్‌ను సన్మానిస్తున్న డీఈవో రామారావు, ఉపాధ్యాయులు

కిషన్‌నాయక్ సేవలు మరువలేనివి : డీఈవో

మహబూబాబాద్ రూరల్, జూన్ 29: విద్యార్థుల విద్యాభివృద్ధికి హెచ్ఎం గుగులోత్ కిషన్‌నాయక్ ఎంతో కృషి చేశారని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శనివారం మండల శివారు జమాండ్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన హెచ్ఎం కిషన్ నాయక్‌కు సన్మాన సభ నిర్వహించగా డీఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉపాధ్యాయ వృత్తిలో, సామాజిక సేవలో కిషన్‌నాయక్ సేవలు మరువలేనివన్నారు. అనంతరం కిషన్‌నాయక్, లక్ష్మి దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో డాక్టర్ వెంకట్రాములు, నెహ్రూ నాయక్, ఎంఈవో పూల్‌చంద్, వెంకటేశ్వర్లు, మండుల శ్రీరాములు, బ్రహ్మం, ప్రభావతీదేవి, మంజుల పాల్గొన్నారు.

ఇంటికన్నె పాఠశాలలో డీఈవో ఆకస్మిక తనిఖీ

కేసముద్రం: మండలంలోని ఇంటికన్నె ప్రభుత్వ పాఠశాలను శనివారం డీఈవో రామారావు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాన్ని సబ్జెకుల వారీగా పరిశీలించారు. పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సూచించారు. సీసీఈ విధానం, గ్రేడింగ్‌లపై విద్యార్థులు, ఉపాధ్యాయులకు వివరించారు. హెచ్ఎంలు శారదాబాయి, హోంజీ, ఉపాధ్యాయులు ఉన్నారు.

నారాయణపురం రైతులకు పట్టాలివ్వాలి

కేసముద్రం, జూన్ 29: మండలంలోని నారాయణపురం గ్రామ రైతులకు పట్టాలిచ్చి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని మాజీ ఎంపీటీసీ అన్నారపు యాకయ్య శనివారం కోరారు. 1,417 ఎకరాల భూమికి పట్టాలు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, ఈ మేరకు ఎంజాయ్‌మెంట్ సర్వే చేసి 700 ఎకరాల భూమికి సంబంధించిన రైతులకు పట్టాలు అందించారన్నారు. మరో 700 ఎకరాల భూమికి సంబంధించిన పట్టాలు ఇవ్వలేదని, వారికి పట్టాలందించి ఆదుకోవాలన్నారు.

రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

కేసముద్రం, జూన్ 29: సీఎంఆర్ ధాన్యం ఇవ్వకుండా అక్రమాలకు పాల్పడిన రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్ ఒక ప్రకటనలో కోరారు. ఒక సీజన్‌లో మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని సీఎంఆర్ పెట్టకుండా మరో సీజన్‌లో ధాన్యం ఎలా కేటాయించారని అధికారులను ప్రశ్నించారు. అధికారుల నిర్లక్ష్యం, చేతి వాటం కారణంగానే రెగ్యులర్ లేని మిల్లులకు ధాన్యం కేటాయించారని తెలిపారు. ఇదే అదనుగా భావించిన కొందరు మిల్లర్లు ధాన్యాన్ని మాయం చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. సీఎంఆర్ ధాన్యం మాయం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

లారీ ఢీకొని ఒకరి మృతి

తొర్రూరు, జూన్ 29: లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం తొర్రూరులో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం లో నెల్లికుదు రు మండలం నైనాల గ్రామానికి చెందిన నంగునూరి నాగన్న(62) రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స కోసం వరంగల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు స్థానికులు పేర్కొన్నారు.

తల్లి మృతికి కారణమైన కొడుకు, కోడలు అరెస్ట్

డోర్నకల్, జూన్ 29: తల్లి ఆత్మహత్యకు కారణమైన కొడుకు, కోడలును పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై సంతోష్‌రావు కథనం ప్రకారం.. మండలంలోని బంజర గ్రామానికి చెందిన ఎస్ విజయలక్ష్మి (55), రెండో కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి తనను సరిగా చూడడం లేదని మనస్తాపంతో ఈ నెల 22న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి పెద్ద కుమారుడు మోహన్‌రెడ్డి ఫిర్యాదు మేరకు శ్రీకాంత్‌రెడ్డి–నాగమణి దంపతులపై కేసు చేసి శనివారం వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై పేర్కొన్నారు.

జయరాజుకు 'వరిష్ఠ' సాహితీ పురస్కారం

మహబూబాబాద్ రూరల్, జూన్ 29 : మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ ప్రకృతి కవి, పాటల రచయిత గొడిశాల జయరాజుకు తెలంగాణ సారస్వత పరిషత్తు రాష్ట్రస్థాయి వరిష్ఠ పురస్కారాన్ని శనివారం ప్రకటించింది. తెలుగు సాహిత్యంలో వివిధ ప్రక్రియల్లో వెలువడే ఉత్తమ సాహితీ గ్రంథాలకు ఏటా పరిషత్తు పురస్కారాలను ప్రకటిస్తుంది. జయరాజు సాహిత్య రంగంలో సమగ్ర కృషి చేసినందుకు 2024 సంవత్సరానికి పురస్కారాన్ని ప్రకటించారు. త్వరలో హైదరాబాద్‌లో పురస్కారంతో జయరాజును సత్కరించనున్నారు. పురస్కారం ప్రకటించినందుకు పట్టణంలోని పురప్రముఖులు జయరాజుకు అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయుడికి సన్మానం

నెల్లికుదురు, జూన్ 29: మండలంలోని మునిగవీడు ప్రాథమికోన్నత పాఠశాలలో బోయిన రవీందర్ ఎస్‌జీటీ నుంచి ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంగా ఉద్యోగోన్నతిపై బాధ్యతలు చేపట్టారు. మిత్రులు రవీందర్‌ను పూలమాల, శాలువాతో సన్మానించారు. విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, అందజేశారు.

వరిలో వెదజల్లే విధానంతో అధిక లాభాలు: ఏవో

గార్ల, జూన్ 29: రైతులు వరి పంటలో వెదజల్లే పద్ధతి అవలంబిస్తే అధిక లాభాలు వస్తాయని మండల వ్యవసాయ అధికారి రామారావు అన్నారు. శనివారం గార్లలోని వ్యవసాయ క్షేత్రంలో రైతులకు ఆయన అవగాహన కల్పించారు. ఈ విధానంలో ఎకరాకు పెట్టుబడిలో రూ.7వేలు ఆదా అవుతాయని, నారు పోయాల్సిన, నాటు వేయాల్సిన అవసరం లేదన్నారు. వెదజల్లిన అనంతరం 25 రోజులకు కలుపు మందు స్ప్రే చెయాలని, దీంతో కలుపు సమస్య రాదని వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, రైతులు పాల్గొన్నారు.

ఇసుక డంపుల సీజ్

దంతాలపల్లి, జూన్ 29: మండలంలోని పెద్దముప్పారం గ్రామ శివారు వ్యవసాయ భూమిలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను శనివారం ఎస్సై కరుణాకర్, ఆర్ఐ నజీముద్దీన్ సీజ్ చేశారు. గ్రామంలో కొన్ని రోజులుగా ట్రాక్టర్లతో ఇసుక దందా కొనసాగిస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పాలేరు వాగు నుంచి ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్న ఫొటోలు, వీడియోలు వాట్సాప్ గ్రూపుల్లో చక్కర్లు కొట్టగా శనివారం ఎస్సై కరుణాకర్, ఆర్ఐ నజీముద్దీన్ తనిఖీ చేసి 26 ట్రిప్పుల నాలుగు ఇసుక డంపులను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

గూడూరు, జూన్ 29: విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అయోధ్యపురం పీహెచ్‌సీ వైద్యురాలు యమున అన్నారు. శనివారం మండలంలోని సీతానగరం గ్రామంలోని బాలురు గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. 41మంది విద్యార్థులకు అవసరమైన మందులు అందజేసి మాట్లాడారు. పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారం తీసుకోవాలన్నారు. వంట గది, ఆహారం విషయంలో సిబ్బందికి సూచనలు చేశారు. హెచ్ఎం గంగూనాయక్, వైద్య సిబ్బంది లోక్యానాయక్, గణేశ్, హేమలత, సర్దార్, లాలూ, ప్రమీల, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఇండ్ల నిర్మాణానికి అనుమతివ్వాలని ధర్నా

రహదారిపై ధర్నా చేస్తున్న బాధితులు

కేసముద్రం, జూన్ 29: మండలంలోని మమమూడ్‌పట్నం గ్రామంలో ప్రభుత్వం నిరుపేదలకు ఇచ్చిన స్థలంలో ఇండ్లు నిర్మించుకోవడానికి అనుమతి ఇవ్వాలని కోరుతూ లబ్ధిదారులు శనివారం తొర్రూరు ప్రధాన రహదారిపై ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిరుపేదలమైన తమ ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుమారు 3 గంటలపాటు ధర్నా చేయడంతో రాకపోకలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులతో మాట్లాడి శాంతిపజేశారు. కార్యక్రమంలో లకావత్ నరేశ్, భూక్యా రమేశ్, బోడ విజేందర్, జాటోత్ యాకు, వాంకుడోత్ సోమ్లా, లకావత్ శ్రీకాంత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘననివాళి

నెల్లికుదురు, జూన్ 29: తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా శనివారం మాలమహానాడు మండల అధ్యక్షుడు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సాయిచంద్ తన పాటలతో తెలంగాణపై ప్రజలను చైతన్య పర్చారన్నారు. స్వరాష్ట్ర సాధనలో ఆయన పాత్ర మరువలేనిదన్నారు. కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకుడు దాసరి ప్రకాశ్, జిల్లా నాయకులు మాదరి ప్రశాంత్, బింగి సురేందర్, బహుజన న